GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత, కొత్త వారికి అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసేజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా సామాజికం... ప్రజల పక్షం...
epaper.www.tmedia.net.in YouTube facebook

సంపుటి : 7 | సంచిక : 361 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 10.07.2025 | పేజీలు : 3

# మత్తు (మాయ) కల్లు

- నగరాల్లో నకిలి కాంపౌండ్లు
- టేస్ట్ , కిక్కు కోసం అల్ప్రజోలం, క్లోరోహైడ్రేట్, డయాజెపామ్
- కూకట్‌పల్లి ఘటనలో మృతుల సంఖ్య 3





**టీ మీడియా, జూలై 9, హైదరాబాద్ బ్యూరో :**

### కల్తీ చేసేందుకు ఏం కలుపుతారో తెలుసా..

కల్లు కాంపౌండ్ నిర్వాహకుల కాసుల కక్కుర్తి కల్తీ కల్లు దారుణాలకు కారణమవుతోంది. సాధారణంగా చెట్టు నుంచి తీసిన కల్లు మంచిది.. కానీ కృత్రిమంగా తయారు చేసిన, రసాయనాలు కలిపిన కల్లు ప్రజల ప్రాణాలను తీస్తున్నాయి. సాధారణంగా కల్లును పలచగా చేసి ఎక్కువ క్వాంటిటీ కోసం నీళ్లను విరివిగా కలుపుతారు. వాటర్ మిక్స్ చేసినంత వరకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. కానీ కొంతమంది కక్కుర్తితో ప్రమాదకర, నిషేధిత రసాయనాలు కలుపుతున్నారు. టేస్ట్ కోసం.. కల్లు తాగే వారికి ఎక్కువ కిక్కు ఇచ్చేందుకు ఇలాంటి కల్లు కల్తీ చేస్తూ ప్రయోగాలు చేస్తున్నారు. కల్తీ కల్లులో అల్ప్రజోలం, క్లోరోహైడ్రేట్, డయాజెపామ్ వంటి మత్తు పదార్థాలు మిక్స్ చేస్తున్నారు. ఇలాంటివి మిక్స్ చేస్తే కల్లు తాగిన వారి ఆరోగ్యం పాడవుతుంది. ముఖ్యంగా మోతాదుకు మించి రసాయనాలు కలిపినప్పుడు కల్లు తాగిన బాధితులు వాంతులు, విరేచనాలతో తీవ్రఇబ్బందులు పడుతూ అస్వస్థతకు గురవుతారు. కొన్ని సందర్భాల్లో కిడ్నీలపై ప్రభావం పడి మరణిస్తారు. కల్తీ కల్లు బాధితుల్లో ఎక్కువ మందికి నరాలపై తీవ్రప్రభావం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

### బాధితులతో మాట్లాడిన స్థానిక ఎమ్మెల్యే ...

కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యేలు అధికారులతో కలిసి ఆసుపత్రికి వెళ్లి బాధితులతో మాట్లాడారు. అబ్కారీశాఖ నిర్లక్ష్యం మూలంగానే 19మంది ఆసుపత్రి పాలయ్యారని, వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు.కలిసి ఆసుపత్రికి వెళ్లి బాధితులతో మాట్లాడారు. అబ్కారీశాఖ నిర్లక్ష్యం మూలంగానే 19మంది ఆసుపత్రి పాలయ్యారని, వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. బాధితులకు ఆదివారం నుంచి మూత్రం రాకపోవడం వల్ల ఆప్రభావం కిడ్నీలపై పడి శరీరాల్లో క్రియాటిన్? స్థాయి పెరుగుతున్నట్లు వైద్యులు వివరించారు.

### 2023 లోపాలమూరులో ఇద్దరు మృతి ...

మహబూబ్?నగర్ జిల్లాలో కల్తీ కల్లు కల్లోలం సృష్టిస్తోంది. కల్తీ కల్లు తాగి ఇప్పటికే దాదాపు 40 మంది ఆస్పత్రి పాలైన విషయం తెలిసిందే. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో ఇద్దరు మృతి చెందారు.: కల్తీకల్లు సేవిస్తూ వింత ప్రవర్తనతో మహబూబ్?నగర్ జనరల్ ఆసుపత్రిలో చేరిన ఇద్దరు వ్యక్తులు మృత్యువాత పడటం జిల్లాలో కలకలం రేపుతోంది. గత ఐదు రోజులుగా వింత ప్రవర్తన, కాళ్లు చేతులు వంకర్లు పోవడం, వాంతులు, ఫిట్స్, పాక్షిక అపస్మారక స్థితి లాంటి లక్షణాలతో 12 మంది ఇన్ పేషెంట్లుగా, 30కి పైగా మంది అవుట్ పేషెంట్లుగా చేరారు.మహబూబ్ నగర్ జిల్లా కోడెరుకు చెందిన ఆశన్న, జిల్లా కేంద్రానికి చెందిన విష్ణుప్రకాశ్ అనే ఇద్దరు ఐసీయూలో చికిత్స పొందుతూ మృతిచెందడం ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఆశన్న ఆదివారం చనిపోగా, విష్ణుప్రాణాలు కోల్పోయాడు. వీరిద్దరూ క్రమం తప్పకుండా పట్టణంలోని కల్లు కాంపౌండ్?లలో కల్లు సేవించే వాళ్లు. కల్లులో కలిపే మత్తు మోతాదుల్లో తేడాల కారణంగా అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ మృత్యువాత పడ్డారు.

ఇద్దరి మరణానికి కల్తీ కల్లే కారణమనే ఆరోపణలున్నాయి. వైద్యులు మాత్రం మెటాబాలిక్ ఎన్సిఫలోపతి అంటే కీలకమైన అవయవాలు విఫలం కావడం వల్ల మృత్యువాత పడ్డట్లుగా చెబుతున్నారు. ఆల్కహాలిక్ విత్ డ్రావల్ సిండ్రోమ్ లక్షణాలున్నా ఏ తరహా ఆల్కహాల్ సేవించారని చెప్పలేమని మహబూబ్ నగర్ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాంకిషన్ వెల్లడించారు. శవపరీక్ష సహా ఫోరెన్సిక్ నివేదికలు అందితేనే మరణానికి కారణాలు తెలుస్తాయని చెప్పారు.

> తాటి, ఈత చెట్ల నుంచి వచ్చే కల్లు ప్రజలు తాగి ఆస్వాదిస్తుంటారు, కల్లుతాగితే మంచిదని కూడా కొంతమంది చెబుతుంటారు. పల్లెల్లో సరే.. పొట్టకూటి కోసంపట్టణాలకు వచ్చిన వారి కోసం వెలిశాయి. నగర శివారు ప్రాంతాల నుంచి కల్లు సేకరించి ఆయా ప్రాంతాల్లో విక్రయిస్తారు.హైదరాబాద్ నగరంలో కల్తీ కల్లు ఘటన కలకలం రేపింది.. ఈకు చేరింది. కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనపై సర్కార్ సీరియస్ అయింది.. మూడు కల్లు కాంపౌండ్లు సీజ్ చేసిన ఎక్సైజ్ పోలీసులు.. ఐదుగురిని అరెస్ట్ చేసి విచారణ జరుపుతున్నారు. కూకట్‌పల్లి సర్దార్ పటేల్ నగర్, ఇంద్రహిల్స్, కె.పి.హెచ్.బి ఉషాముళ్లపూడి రోడ్డులోని కల్లు కాంపౌండ్‌లలోకల్లు తాగి దాదాపు 20మందికిపైగా అస్వస్థతకు గురయ్యారు. నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సీతారాం అనే వ్యక్తి మృతి చెందాడు. గాంధీలో చికిత్స పొందుతూ.. స్వరూప అనే మహిళ చనిపోయింది. కల్తీ కల్లు ఘటనలో హైదర్‌నగర్‌లో మరో ఇద్దరికి అస్వస్థతగురయ్యారు. జగన్, లక్ష్మమ్మ అనే ఇద్దరికి వాంతులు, విరేచనాలవ్వడంతో ఆస్పత్రికి తరలించారు. నిమ్స్ ఆస్పత్రిలో కల్తీ కల్లు బాధితులను పరామర్శించారు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. ఘటన జరిగిన వెంటనే వేగంగా స్పందించి.. అందరినీ హాస్పిటల్స్‌కు తరలించామన్నారు. కల్తీ కల్లుతో 19మంది అస్వస్థతకు గురయ్యారని.. వారందరి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు.





### నల్గొండ జిల్లాలో...

స్వచ్ఛమైన కల్లుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రసిద్ధి. కానీ ప్రస్తుతం కల్తీ కల్లు విషం చిమ్ముతోంది. కల్లును కల్తీ చేయడంతో దానికి అలవాటు పడిన వారు అనారోగ్యం పాలవుతున్నారు. పట్టించుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు చూసీ చూడనట్టు వదిలేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అడపాదడపా దాడుల్లో పెద్ద ఎత్తున కల్లులో కల్తీ చేసే పదార్థాలు లభ్యమవుతుంటే.. నిత్యం నిఘా పెడితే ఇంకా పరిస్థితి ఎలా ఉంటుందోనన్న అనుమానాలు స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. %ూ% జిల్లాలో కల్లుతాగే వారి సంఖ్య ఎక్కువగా ఉండటంతో డిమాండ్‌కు తగ్గ ఉత్పత్తి లేదు. తక్కువ ఉత్పత్తి.. ఎక్కువ డిమాండ్ ఉండటంతో నిషేధిత కల్తీ కల్లుకు తయారీకి మొగ్గు చూపుతున్నారు. రెండేళ్ల కింద నకిరెకల్‌లో ఓ ఇంట్లో ఏకంగా 500 కేజీల కల్తీ కల్లు తయారీకి ఉపయోగించే మెటీరియల్‌ను సీజ్ చేశారు. ఆపై నార్కట్‌పల్లిలోనూ ఓ ఇంట్లో 600 కేజీల కల్లు తయారీ మందు సీజ్ చేయడం అప్పట్లో కలకలం రేపింది . 2022 లో కల్తీ కల్లు మందు క్లోరల్ హైడ్రేట్ రవాణా చేస్తూడంగా.. ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. నార్కట్‌పల్లి తుమ్మలగుడానికి చెందిన ఓ వ్యక్తి కారులో 150కిలోల మత్తు మందు రవాణా చేస్తూ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ టీంకి పట్టుబడ్డారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపారు. కల్తీ కల్లు తయారు చేసినా అమ్మినా కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ అధికారులు హెచ్చరిస్తున్నారు.

### 1993లో నిషేదం...

1993లో కోట్ల విజయభాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి ఏపీలో సారా, కల్లు పై నిషేధించేందుకు ప్రయత్నం చేశారు. కానీ గీత కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో ఆయన వెనక్కు తగ్గారు. తర్వాత వైఎస్ఆర్ సర్కార్ 767 జి.ఓతో హైదరాబాద్లో 104 కల్లు దుకాణాలు రద్దు చేసింది. తెలంగాణ ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ కల్లు దుకాణాలను మళ్లీ తెరిపించారు. కల్లుకు బానిసలై వాళ్లు లాక్ డౌన్ లో కల్లు దొరక్క పిచ్చి పట్టినట్టుగా ప్రవర్తించారు. దాదాపు 200 మంది వరకు ఆసుపత్రుల పాలయ్యారు.

### తెలంగాణలో కల్తీకల్లు సంఘటనలు

ఇప్పటి వరకు తెలంగాణలో కల్తీకల్లుకు గురైన సంఘటనలు ఈ విధంగా ఉన్నాయి. సెప్టెంబర్, 2013 ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బెల్లంపల్లి పట్టణంలో కల్తీ కల్లు తాగి ముగ్గురు మరణించారు. డిసెంబర్ 2014 రంగారెడ్డి జిల్లా పెద్దమల్‌లో సమీరుద్దీన్ అనే వ్యక్తి కల్తీ కల్లు తాగి మృతి చెందాడు. 2015 సెప్టెంబరులో ఉమ్మడి మహబూబ్ నగర్, ఆదిలాబాద్ జిల్లాలో 30 వరకు కల్తీ కల్లు తాగి మృతిచెందారు. ఏప్రిల్, 2018 నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం పోచంపల్లిలో కల్తీ కల్లు తాగి 15 మంది అస్వస్థతకు గురయ్యారు. జులై, 2020లో నిర్మల్ జిల్లా సింగన్ గావ్ గ్రామంలో కల్తీ కల్లు తాగి చంద్రకాంత్ అనే యువకుడు మృతి చెందాడు. డిసెంబర్ 13, 2020న మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం ఆలూరు గ్రామంలో కల్తీ కల్లు తాగి ఇద్దరు మృతి చెందారు.

ఎర్రవల్లి ఫాంహౌస్‌లోనే...

# చర్చ పెడదాం

**కేసీఆర్ తేదీ నిర్ణయించి చెబితే చాలు : సీఎం రేవంత్ రెడ్డి**

**టీ మీడియా, జూలై 9, హైదరాబాద్ బ్యూరో:** బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల తెలంగాణకు నష్టం జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఆరోపించారు. కేంద్రం ముందు నివేదికల ద్వారా వాస్తవ పరిస్థితులను ఉంచామని, వాస్తవాలతో కూడిన నివేదికను మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వివరించారని గుర్తు చేశారు. అసెంబ్లీలో కృష్ణా జలాలపై చర్చిద్దామని కేసీఆర్‌కు సూచించానని, ప్రతిపక్ష నేతకు అసెంబ్లీకి రావాలని సూచించానని సవాల్ చేయలేదని వివరించారు. ఈ మేరకు రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల అంశంపై ప్రజాప్రతినిధులకు ప్రజాభవన్‌లో ఉత్తమ్ పవర్‌పాయింట్ ప్రజెటేషన్‌కు హాజరై మాట్లాడారు. ఇచ్చారు. అనంతరం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు.కేసీఆర్ తేదీ నిర్ణయిస్తే చాలు : కృష్ణా జలాలపై కేసీఆర్‌కు ఇబ్బంది లేకుండా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోనే చర్చ పెడదామని ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. తాను కూడా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వచ్చేందుకు సిద్ధమని ప్రకటించారు. కేసీఆర్ తన కంటే చాలా సీనియర్ అని, ఆయన వద్దకు వెళ్లేందుకు తనకెలాంటి భేషజాలు లేవన్నారు. తాను కూడా రావాలని కేసీఆర్ కోరుకుంటే తప్పకుండా వెళ్తానని ప్రకటించారు. ఫామ్‌హౌస్ భేటీకి కేసీఆర్ తేదీ నిర్ణయించి చెప్పాలని రేవంత్ వివరించారు. తాను కేటీఆర్ అడిగినట్లుగా ప్లబ్బులు, క్లబ్బులకు రానని, వాటికి మొదట్నుంచీ దూరమని రేవంత్ తెలిపారు.బేసిన్లు లేవని భేషజాలు లేవని కేసీఆర్ గతంలో చెప్పారని, గోదావరిలో 3 వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారని, గోదావరి, కృష్ణా, పెన్నా బేసిన్ వరకు నీళ్లు తరలించుకోవచ్చని చెప్పారని, రాయలసీమను రత్నాల సీమగా చేస్తామని కేసీఆర్ చెప్పారని గుర్తు చేశారు. ఏపీ మాజీ సీఎం జగన్‌కు సూచనలతో పాటు టెండర్లు, జీవోలు ఇచ్చేలా సహకరించారని, కేసీఆర్, జగన్ అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణకు తీరని నష్టమని విమర్శించారు. ఇద్దరి మధ్యే అనుబంధం పెంచుకుంటే తమకేం అభ్యంతరం లేదని, తెలంగాణ ప్రజలకు మరణ శాసనం రాసే అధికారం కేసీఆర్‌కు ఎవరూ ఇవ్వలేదని వెల్లడించారు. గత ప్రభుత్వం వాదించి ఉంటే హైదరాబాద్‌కు తాగునీరు సాధించే వాళ్లమని, ఉమ్మడి కోటా నుంచి హైదరాబాద్‌కు తాగునీరు జలాలను వేరు చేయాల్సి ఉందని, మిగిలిన జలాలను పరివాహక ప్రాంతాలకు పంపకాలు చేసి ఉంటే బాగుండేదని అన్నారు.తుంగభద్ర, కృష్ణా, బీమా జలాలు తొలుత గద్వాలకు వస్తాయని, తెలంగాణకు వచ్చిన వెంటనే నీటిని ఒడిసి పట్టుకోవాల్సి ఉందని అన్నారు. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు దొరుకుతాయని, తెలంగాణకు వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారని ఆరోపించారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఒడిసి పట్టుకునేలా ఏపీ చేస్తోందని, తెలంగాణలోకి కృష్ణా జలాలు ప్రవేశించిన వెంబడే ఒడిసి పట్టాల్సి ఉందని, వెంటనే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాల్సి ఉందని తెలిపారు. ముందే ఒడిసి పడితే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు తరలించే అవకాశం లేకుండా ఉండేదని అన్నారు. జూరాల నుంచే నీళ్లు తెచ్చుకుంటే ఏపీ నీళ్లు కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదని, కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక రైతులకు మరణశాసనంగా మారాయని ఆరోపించారు. ప్రాజెక్టుల్లో తెలంగాణకు వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ వచ్చేదని, శ్రీశైలం, సాగర్, పులిచింతలలో విద్యుదుత్పత్తిలో వాటా వస్తే తక్కువ ధరకు వచ్చేదని, బారానా, ఆఠానాకు దొరకాల్సిన విద్యుత్‌ను యూనిట్ రూ.10కి కొనే పరిస్థితి వచ్చిందన్నారు.గతంలో పాలమూరు-రంగారెడ్డి సామర్థ్యాన్ని ఒక టీఎంసీకి తగ్గించారని, ఏపీ 10 టీఎంసీలతో ప్రాజెక్టులు చేపడితే పాలమూరును ఒక టీఎంసీకి తగ్గించారని, ఏడాదికి కి.మీ టన్నెల్ పూర్తి చేసి ఉంటే ఎస్ఎల్‌బీసీ పూర్తయ్యేదని తెలిపారు. గతంలో రూ.వెయ్యి కోట్ల ప్రాజెక్టు అంచనా రూ.3 వేల కోట్లకు పెరిగిందని, 3.64 లక్షల ఎకరాలకు సాగునీరిచ్చే ఎస్ఎల్‌బీసీని పక్కనపెట్టారని, పాలమూరు-రంగారెడ్డి అంచనాలు పెంచినా పూర్తి చేయలేదని పేర్కొన్నారు. ఉమ్మడి ఏపీలో జరిగిన ద్రోహం కంటే వెయ్యి రెట్లు ఎక్కువ కేసీఆర్ చేశారని విమర్శించారు.తెలంగాణ హక్కులు, జలాలను ఏపీకి తాకట్టు పెట్టారని, చేసిన తప్పులకు ప్రజలు శిక్షిస్తే మౌనంగా ఉండకుండా బజారుకు ఎక్కారని, ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ 54 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చిందని అన్నారు. ఎకరాకు రూ.93 వేలు ఖర్చు చేసిందని, కేసీఆర్ వచ్చాక 15 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చారని, ఎకరాకు రూ.11 లక్షలు ఖర్చు చేశారని తెలిపారు.



గీత దాటితే....

# మంత్రి పదవి ఉండదు..

**సీఎం చంద్రబాబు మాస్ వార్నింగ్**
**జగన్ కుట్రల్ని తిప్పికొట్టాలి**

**టీ మీడియా, జులై 9, అమరావతీ బ్యూరో:**
ఆంధ్రప్రదేశ్ కేబినెట్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులను హెచ్చరించారు.. అభివృద్దే లక్ష్యం.. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలన్నారు. అన్ని విషయాల్లో మంత్రులు సకాలంలో స్పందించాలని ఆదేశాలు జారీ చేశారు. గీత దాటి ఎవరైనా మాట్లాడితే నెక్స్ట్ డే మంత్రి పదవి ఉండదన్నారు. వైసీపీ నైజాన్ని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాల్సిన బాధ్యత మంత్రులదేనన్న చంద్రబాబు%ొ% అలా చేయని వాళ్ల రోజులు లెక్కపెట్టుకోవాల్సిందేనని వార్నింగ్ ఇచ్చారు. అంతేకాదు రెస్పాన్స్ సరిగా లేకున్నా కొత్తవాళ్లకు చాన్స్ ఇస్తామన్నారు. గతంలో రాజకీయాలు సబ్జెక్ట్ ఆధారంగా నడిచేవి కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. విపక్షాలు దుష్ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాల్సిన సమయం వచ్చిందన్నారు.రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎవరితోనైనా పోరాడుతా.. ఎంత దూరమైనా వెళ్తానని మంత్రులకు చెప్పారు చంద్రబాబు. 30 ఏళ్ల కింద రౌడీలనే రప్ఫాడించా.. ఇప్పుడున్న వాళ్లు ఓ లెక్క కాదన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో క్రిమినల్స్‌కి భయం పోయిందని.. భయం అంటే ఎలా ఉంటుందో చూపిస్తానన్నారు. ఇకపై 1995 సీఎంని చూస్తారన్నారు. అంతేకాదు.. మహిళలపైన వైసీపీ నేతలు అసభ్యంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నమ్మి ఓటేసిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు చంద్రబాబు. అలాగే కార్యకర్తలకు, నాయకులకు గౌరవం



మిగతా 3లో..



## 8 మంది కూడా చనిపోయి ఉంటారు

**సిగాచీ ప్రమాదంపై అధికారుల ప్రకటన**

**టీ మీడియా, జూలై 9, హైదరాబాద్ బ్యూరో :**
సిగాచీ పరిశ్రమ ప్రమాదం విషయంలో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనలో 8 మంది ఆచూకీ లభించడం కష్టమేనని నిర్ణయానికి వచ్చారు. రాహుల్, వెంకటేష్, శివాజీ, విజయ్, జస్టిన్, అఖిలేష్, రవి, ఇర్ఫాన్‌లు పూర్తిగా కాలి బూడిదైపోయి

మిగతా 3లో..



## కూలిన వంతెన

**10మంది మృతి- విచారణకు సీఎం ఆదేశం**

**టీ మీడియా, జులై 9,వడోదర:** గుజరాత్‌లోని వడోదరలో బుధవారం తెల్లవారుజామున వంతెన కూలిన ప్రమాదంలో 10 మంది మృతి చెందారు. ఈ విషయాన్ని గుజరాత్ హోంమంత్రి సంఘ్వీ తెలిపారు. ఆగుగురిని కాపాడినట్లు వెల్లడించారు. పద్రా వద్ద మహిసాగర్ నదిపై ఉన్న గంభీర వంతెన కూలటంతో నాలుగు వాహనాలు నదిలో పడ్డాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులుసహా వివిధ

మిగతా 3లో..

# మానవాళికి మనుగడనిచ్చే చెట్లను పెంచాలి

- శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి

**టీ మీడియా, జులై 9, వనపర్తి బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి పట్టణంలోని ఏకో పార్కులో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ విజయేంద్ర బోయి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, డి.ఎఫ్.ఓ సత్యనారాయణతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏది ఉన్నా లేకున్నా సమస్త మానవాళి జీవనానికి ప్రాణ వాయువు అవసరం ఉంటుందని అలాంటి ప్రాణ వాయువును ఇచ్చే చెట్లను విరివిగా నాటివాటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. పర్యావరణం సమతుల్యంగా ఉండటానికి 33 శాతం అటవీ ప్రాంతం ఉండాలని, కానీ వనపర్తి జిల్లాలో 18-19 శాతం మాత్రమే ఉందని దీనిని 33 శాతానికి పెంచడానికి జిల్లాలోని ప్రజలందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. జిల్లాలోని ప్రతి విద్యార్థి, యువత తమ ఇళ్లలో, పొలాల్లో ఎక్కడ స్థలం ఉంటే అక్కడ చెట్లు నాటాలని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యతను విద్యార్థులు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ



ఇళ్ల వాకిలిలో మొత్తం బండలు, కాంక్రీట్ వేసుకోకుండా కొంత స్థలం మొక్కలు నాటేందుకు ఉంచుకోవాలని సూచించారు. ఇళ్లలో పెళ్లి అయిన, పుట్టిన రోజు జరుపుకున్న మరే ఇతర శుభ కార్యక్రమాలు జరుపున్న ఆరోజుకు గుర్తుగా మొక్కలు నాటడం మరచిపోవద్దని తెలియజేశారు. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణ సమతుల్యతను పాటించేందుకు వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఈ వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై మొక్కలు నాటాలని ఆయన సూచించారు. వృక్షో రక్షిత - రక్షితః అనే నానుడి ప్రకారం చెట్లను మనం కాపాడితే మనలను చెట్లు కాపాడతాయని అన్నారు. వనపర్తి జిల్లాలో ఈ సంవత్సరం 21 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు ఆయా ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు, విద్యార్థులు అందరూ ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ మొక్కలు నాటాలని తెలియజేశారు. ప్రతి ఇంటి ముందు, పొలాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ప్రతి పాఠశాల, కళాశాల, ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, వనపర్తి మున్సిపల్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్లు పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు, విద్యార్థులు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**టీ మీడియా, జులై 9, వనపర్తి బ్యూరో :**

పెన్షన్ పెంపుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసిన ఎమ్మార్పీఎస్ వీహెచ్పీఎస్ నాయకులు. దివ్యాంగులను ప్రభుత్వం మోసం చేసిందని తీవ్ర ఆరోపణలు చేసిన మకాం శ్రీనివాసులు వి హెచ్ పి ఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు. వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. వి హెచ్ పి ఎస్, ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వి హెచ్ పి ఎస్ వనపర్తి పట్టణ అధ్యక్షులు కుశ కుమార్ అధ్యక్షతనలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు గంధం గట్టయ్య మాదిగ, వి హెచ్ పి ఎస్ జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వ హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6 వేలు, వృద్దులు, వితంతువుల పెన్షన్ 4 వేలు వెంటనే బకాయిలతో సహా చెల్లించి ప్రభుత్వం తమ హామీ ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అధికారం లోకి వచ్చి 18 నెలలు గడిచినా అర్హులైన ఆసరా పెన్షన్ దారులకు ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పెన్షన్ ఇవ్వకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తున్నదని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెంచిన పెన్షన్ బకాయి లతో సహా వెంటనే చెల్లించాలని లేకుంటే సామాజిక ఉద్యమ నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఆగష్టు 13 న వికలాంగులు, ఆసరా పెన్షన్ దారులతో తడాఖా చూపిస్తామని గుర్తు చేశారు. బుధవారం పెంచిన పెన్షన్ వెంటనే బకాయిలతోసహా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వనపర్తి కలెక్టర్ కార్యాలయం లో ఎమ్మార్పీఎస్, విహెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో జిల్లా పరిపాలన అధికారి భాను ప్రసాద్ కి జిల్లా సంక్షేమ శాఖ అధికారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం ఆవరణంలో ఈ నెల 20న వనపర్తి జిల్లా సన్నాహక సమావేశం విషయంపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంధం కృష్ణయ్య మాదిగ వి హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, గంధం లక్ష్మయ్య, భీమ ప్రభాకర్ శెట్టి, గోపీనాథ్, మీసాల నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి, బాజశేఖర్ వి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి, పి శ్రీనివాసులు వి హెచ్ పి ఎస్ ఉపాధ్యక్షులు చందయ్య, నాగాశేషు, వర్మ ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా నాయకులు దివ్యాంగుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ

**టీ మీడియా, జులై 9, రామకృష్ణాపూర్:**

క్యాతనపల్లి మున్సిపాలిటీలో అర్హులైన లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో డబుల్ బెడ్రూం ఇండ్లను రెవెన్యూ అధికారులు బుధవారం కేటాయించారు. స్థానిక సింగరేణి ఆర్కేసిఓఏ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో లబ్ధిదారుల సమక్షంలో ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ సతీష్ కుమార్ ముందుగా వికలాంగులకు పదమూడు ఇండ్లను అలాట్మెంట్ చేసిన అనంతరం ఇతరులకు అలాట్ చేశారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ మున్సిపాలిటీలో నిర్మించిన 286 ఇండ్లకు గాను 230 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఇప్పటికి అనర్హులుగా ఎవరైన ఉన్నట్లయితే తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయొచ్చున్నారు. ఎలాంటి అవకతవకలు లేకుండానే పారదర్శకంగా అందరి సమక్షంలోనే ఇండ్ల కేటాయింపు చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# వనపర్తి వాసులకు ప్రతిభా పురస్కారాలు

**టీ మీడియా, జులై 9, వనపర్తి బ్యూరో :**





వనపర్తికి చెందిన ప్రముఖ నవల రచయిత్రి పాల్కంపల్లి శాంతాదేవి, శిల్పి సాహితీవేత్త వ్యాఖ్యాత బైరోజు చంద్ర శేఖర్ లకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రతిభా పురస్కారాలు ప్రకటించడం పట్ల సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవల రచయిత్రిగా గత ఆరు దశాబ్దాలకు పైగా శాంతాదేవి పాఠకులను ఆకట్టుకునే రచనలు చేశారని, శిల్పిగా నాలుగు దశాబ్దాలకు పైగా బైరోజు చంద్ర శేఖర్ వందలాది దేవతా విగ్రహాలను రాష్ట్రంలోని పలు దేవాలయాలకు మలిచారని పేర్కొన్నారు. వీరికి పురస్కారాలు ప్రకటించడం అభినందనీయమని సాహితీ వేత్తలు కోట్ల వెంకటేశ్వర రెడ్డి, కందూరు నారాయణ రెడ్డి, జనజ్వాల, సూర చంద్ర శేఖర్, గోపినాథ్, గంధం నాగరాజు, డా. శ్యాం సుందర్ బండారు శ్రీనివాస్ దేశి రాములు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.




# పాఠశాలకు ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్

- అందజేసిన పూర్వ విద్యార్థులు

**టీ మీడియా, జులై 9, రామకృష్ణాపూర్:**

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ 1990-91 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు రూ.30 వేల విలువైన ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ముఖ్య అతిథులైన క్యాతనపల్లి పుర కమిషనర్ గద్దె రాజు, మండల విద్యాధికారి దత్తు మూర్తి చేతుల మీదుగా ఆర్వో మినరల్ వాటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్, మండల విద్యాధికారి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు శుద్ధమైన తాగునీటిని అందించేందుకు పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు అందజేయడం అభినందనీయమన్నారు . ఈ పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని పాఠశాలలో చదివిన ఇతర విద్యార్థులు కూడా పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధికి అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతోమంది ఉన్నత స్థాయికి చేరుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్. శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కోమల, లక్షెట్టి లక్ష్మణ్ మూర్తి, బావండ్ల పెల్లి శ్రీనివాస్, ఈదునూరి సారంగరావు, పి. రమాదేవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో మంత్రి సీతక్క పుట్టినరోజు వేడుకలు

**టీ మీడియా జులై 9:ఎండపల్లి:**

మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క జన్మదినం పురస్కరించుకొని మండల కేంద్రంలో ని మహిళ సమక్య సంఘం కార్యాలయం వద్ద ఆయా గ్రామాల మహిళాలు కేక్ కట్ చేసి స్వీట్ లు పంచి వేడుకలు ఘనంఘా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు అన్ని రంగాలలో పెద్దపీట వేశారని అందులో భాగంగా ప్రతి మహిళను కోటీశ్వరులుగా తీర్చి దిద్దడం కోసం మహిళా సంఘాలలో ప్రతి ఒక్కరికి ఆర్థిక చేయూతను కల్పిస్తూ వారికి ఉచిత బస్సు, వడ్డీ లేని రుణాలను అందిస్తూనిరక్షరాసులను, అక్షరాశులుగా తీర్చి



దిద్దీవిధంగామహిళలకు ఉల్లాస్ కార్యక్రమం ద్వారా విద్యను అందిస్తూ మధ్యలో చదువు ఆపేసిన మహిళలకు ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ అవకాశాలు కల్పిస్తూ లోన్లు, ప్రమాద బీమాను కల్పిస్తూ వారికి ఆర్థిక స్వావలంబన చేకూరుస్తు. పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్ లు మహిళలకు ఆర్థికంగా ఎదగడానికి మంత్రి సీతక్క ఎంతో కృషి చేస్తుందని అన్నారు. తధానంతరంప్రతి గ్రామంలో ఆర్థికంగా అభివృద్ధి చెందిన మహిళలను సన్మానించారు. ఈకార్యక్రమంలో మండలంలోని గ్రామ సంఘం అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారి సంఘ సభ్యులు, వివో ఏలు, సీసీలు, ఏపిఎంలు పాల్గొన్నారు.

# గీత దాటితే.... మంత్రి పదవి ఉండదు..



ఇవ్వాలన్నారు. వైఎస్సార్సీపీనే తమ పార్టీ సానుభూతిపరుడితో ఈ మెయిళ్లు పెట్టించిందని పయ్యావుల ముఖ్యమంత్రికి ఆధారాలు చూపారు. అదేవిధంగా అమరావతికి నిధులు రాకుండా తప్పుడు ఫిర్యాదులు చేసిందని, ఈ మెయిళ్ల అంశాన్ని కూడా తీవ్రంగా పరిగణించాలని మిగతా మంత్రులు సీఎంకు తెలియజేశారు. ఈ క్రమంలో వీటిపై చంద్రబాబు స్పందించారు. ప్రభుత్వ బ్రాండ్ దెబ్బతినేలా వివిధ సంస్థలకు ఈ మెయిళ్లు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై విచారణకు ఆదేశిస్తామని తెలిపారు.

### ఏపీలోని మామిడి రైతులకు గుడ్ న్యూస్..

ఇలాఉంటే.. ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. మామిడి రైతులతో పాటు రాజధానికి వాసులకు గుడ్న్యూస్ చెప్పింది. అమరావతి క్వాంటం వ్యాలీపైనా చర్చించింది. జలవనరుల పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొత్తం కేబినెట్ నిర్ణయాలను వివరించారు మంత్రి పార్థసారథి. తోతాపురి మామిడి రైతులకు రూ.260 కోట్లు రిలీజ్ చేసింది.. మామిడి రైతులందరిరీ కిలోకి రూ.4 చొప్పున చెల్లించనుంది. సీఆర్డీఏ భూకేటాయింపులపై చర్చించిన కేబినెట్.. నిర్మాణంలోని ప్రజాప్రతినిధుల క్వార్టర్స్కు నిధులు విడుదలచేసేందుకు నిర్ణయం తీసుకుంది. రూ.524 కోట్లు కేటాయించింది. అమరావతిలో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సెంటర్, అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు ఆమోదం, అనకాపల్లి నక్కపల్లిలో బల్క్ డ్రగ్. ఏర్పాటుకు భూమార్పిడి, ప్రోత్సాహకాలు, ఏపీ జల్జీవన్ కార్పొరేషన్కు రూ.10 వేల కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి మూడు జిల్లాల్లో తోతాపురి మామిడి ఉత్పత్తి బాగా పెరిగిందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఈసారి 2.5 లక్షల టన్నుల మామిడి ఎక్కువగా వచ్చిందని చెప్పారు. ఉత్పత్తి పెరగడంతో ధర తగ్గి కొనేవాళ్లు లేరని పేర్కొన్నారు. తోతాపూరి మామిడిని పల్ప్ తయారీ కంపెనీలే కొనుగోలు చేస్తాయని వివరించారు. కంపెనీల వద్ద గతేడాది నిల్వలు ఉండటంతో కొనుగోలుకు ముందుకు రాలేదని వివరించారు.

## కూలిన వంతెన

## - 10మంది మృతి- విచారణకు సీఎం ఆదేశం



శాఖల సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గల్లంతైన మరికొందరి కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వడోదర-ఆనంద్ పట్టణాలను కలిపే గంభీర వంతెన కూలటంతో ఆ రెండు పట్టణాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గుజరాత్ నుంచి సౌరాష్ట్రకు వెళ్లే వాహనాలకు ఈ వంతెన ప్రధాన మార్గంగా ఉంది. సరైన మరమ్మతులు లేకపోవడం వల్లే కూలిపోయిన వంతెన కూలిపోయిందని అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు.

**సహాయక చర్యలు :** వంతెన కూలిన సమాచారాన్ని బుధవారం తెల్లవారుజామున స్థానికులు అగ్నిమాపక దళం, రెస్క్యూ బృందానికి సమాచారం అందించారు. అగ్నిమాపక శాఖ, ఎస్?డీఆర్ఎఫ్ బృందాలు వెంటనే రంగంలోకి దిగాయి. ముగ్గురిని నది నుంచి సజీవంగా బయటకు తీశారు. ఇప్పటి వరకు ఆరు మృత దేహాలను గుర్తించగా, మరికొందరు నదీ గర్భంలో చిక్కుకుపోయినట్లు అనుమానిస్తున్నారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. ప్రమాదం జరిగిన సమయంలో అనేక వాహనాలు వంతెన మీదుగా వెళుతున్నాయని స్థానికులు చెప్పారు. వడోదర, ఆనంద్ జిల్లాల అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని

# శ్రీశైలానికి కొనసాగుతున్న వరద

### సాగర్ వైపు కృష్ణమ్మ ఉరకలు..!



**టీ మీడియా, జులై 9,శ్రీశైలం :** శ్రీశైల జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతున్నది. మూడు క్రస్ట్ గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 80,646 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్కు అధికారులు విడుదల చేస్తున్నారు. జలాశయానికి బుధవారం జూరాల ప్రాజెక్టు విద్యుదోత్పత్తి ద్వారా 28,658 క్యూసెక్కులు, క్రస్ట్ గేట్ల ద్వారా 94,878 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 57,515 క్యూసెక్కుల వరద శ్రీశైలానికి వచ్చి చేరుతున్నది. సాయంత్రానికి 1,87,915 క్యూసెక్కుల వరద రిజర్వాయర్ చేరుతున్నట్లు డ్యామ్ అధికారులు పేర్కొన్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు. ప్రస్తుతం 882.40 అడుగుల మేర నీరున్నది. పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా ప్రస్తుతం 201.1205 టీఎంసీల నిల్వ ఉన్నది. కుడి, ఎడమ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో కరెంటు ఉత్పత్తి కొనసాగుతున్నది. వీటి ద్వారా మరో 67,299 క్యూసెక్కులు సాగర్కు వెళ్లున్నది.

# 8 మంది కూడా చనిపోయి ఉంటారు

### సిగాచీ ప్రమాదంపై అధికారుల ప్రకటన



ఉంటారని అనుకుంటున్నారు. ఆచూకీ లభించని ఆ 8 మంది మృతి చెందినట్లు అధికారులు ప్రకటించారు. అంత్యక్రియలకు సంబంధించిన కార్యక్రమాలు చేసుకోవాలని వారి కుటుంబ సభ్యులకు తెలిపారు. ఆచూకీ తెలిస్తే సమాచారం ఇస్తామని బాధిత కుటుంబాలకు చెప్పారు. డీఎన్ఏ గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఇది వరకు 44 మృతదేహాలు గుర్తించిన విషయం తెలిసిందే. సహాయక చర్యలు కొనసాగుతాయి : సిగాచి పరిశ్రమ ప్రమాదంలో ఆచూకీ లభించని 8 మంది కార్మికుల కుటుంబాలకు తక్షణ పరిహారం ప్రకటించారు. ఒక్కొక్కరికి తక్షణ సహాయం కింద రూ.15 లక్షల చెక్కుల పంపిణీ చేశారు. 8 మందికి సంబంధించి ఏమైనా సమాచారం ఉంటే చెబుతామన్న అధికారులు అప్పటి వరకు బాధిత కుటుంబాలు స్వస్థలాలకు వెళ్లాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇక్కడ ఉన్నా సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. సహాయక చర్యలు చివరి ఆచూకీ వరకు కొనసాగుతాయని అధికారుల వెల్లడించారు.

**అసలేం జరిగింది**

గత నెల? 30న తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఘోర పారిశ్రామిక ప్రమాదం సంభవించింది. ఆరోజు ఉదయం హైదరాబాద్? నగర శివారులోని సంగారెడ్డి జిల్లా పటాన్?చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలో సిగాచీ ఇండస్ట్రీస్? లిమిటెడ్? ఔషధ పరిశ్రమలో భారీ విస్ఫోటనం సంభవించింది. పేలుడు సమయంలో ఏకంగా 700 నుంచి 800 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండటంతో ప్రమాదం తీవ్రంగా జరిగిందని అంచనా వేశారు. బ్లో ఎయిర్? హ్యాండ్లర్?ను శుభ్రం చేయడంలో నిర్లక్ష్యం కారణంగా దుమ్ము పేరుకు పోయింది. దీంతో డ్రయ్యర్?లో ఉష్ణోగ్రతలు అదుపులోకి రాకపోవడంతో పేలుడుకు దారి తీసి ఉంటుందని అంచనావేశారు. ఈ ఘటనపై ప్రభుత్వం ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు నేతృత్వంలోని హై లెవల్ కమిటీ ఘటనా స్థలాన్ని పరిశీలించింది. రెవెన్యూ, పరిశ్రమలు, కార్మిక, అగ్నిమాపక, ఆరోగ్యశాఖ కార్యదర్శులతో కలిసి, సీఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డ్రయర్, రియాక్టర్లను పరిశీలించి తాము గుర్తించిన నిర్వహణ, భద్రత లోపాలను గుర్తించారు. మరోవైపు ప్రమాదస్థలిని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ - ఎన్?డీఎమ్?ఏ మంగళవారం పరిశీలించింది. ప్రమాదం ఎలా జరిగిందో చెప్పాలని పరిశ్రమ యాజమాన్యాన్ని నిలదీసింది. ఎన్?డీఎమ్?ఏ బృందం అడిగిన ప్రశ్నలకు సిగాచీ యాజమాన్యం పొంతనలేని సమాధానాలు చెప్పడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. సిగాచి పరిశ్రమలో ప్రమాద స్థలాన్ని నిశితంగా అధ్యయనం చేసింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించింది.



# డిఏలు విడుదల చేసి, పిఆర్సీని వెంటనే ప్రకటించాలి

**టీ మీడియా, జూలై 9, చిన్నంబావి:**

చిన్నంబావి మండలం లోని వెలగొండ గ్రామంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన డి ఏ లు, పి ఆర్ సి లను వెంటనే ప్రకటించలని టీఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి డి కృష్ణయ్య, డిమాండ్ చేశారు, అదేవిధంగా టీఎస్ యుటిఎఫ్ సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వెలగొండ, అమ్మాయి పల్లి, దగడ పల్లి, పెద్ద దగడ, పెద్దమారుర్ తదితర గ్రామాలలోని పాఠశాలలో పర్యటించి ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు చేయించారు. సమస్యలను వెంటనే పరిష్కరించడానికి ప్రభుత్వం పాఠశాల పరిరక్షణ కోసం ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్ట్ లు భర్తీ చేయాలని ఉపాధ్యాయ సర్దుబాటును శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని కోరారు. మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలను ఈ విద్యా సంవత్సరం లోనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు భోగరాజు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కె శివ శంకర్, ఉపాధ్యక్షులు కె పవన్ కళ్యాణ్, కోశాధికారి డి బాలరాజు, రాము, గోవింద్, రమేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.